షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 3 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## ఢిల్లీలో బీజేపీదే అధికారం

- ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం..
- మార్చి 8న మహిళల ఖాతాల్లో..
- ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడింది
- అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తాం
- బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదు
- ఏ ఒక్క మురికివాడను కూల్చం.. మోదీ భరోసా
- ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ

# బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నా..

- ఫిబ్రవరి 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు
- తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి, రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరు కలిసి రావాలి
- రాష్ట్రానికి కేంద్ర నిధులు ఇచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తాం
- తెలంగాణ పట్ల ప్రేమ ఉంటే బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయాలి
- అయినా కొన్ని రాష్ట్రాలకే బడ్జెట్ కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యమవుతోంది
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మొండిచేయి చూపినందుకు నిరసనగా డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్షకు నిరసనగా ఆదివారం ట్యాంక్ బండపై ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో నిరసన చేపట్టారు. అనంతరం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కేడర్‌కు ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి, రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరు కలిసి రావాలని ఆయన - మిగతా3లో



## మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం

- బ్యూరోకాట్స్‌ను ఒప్పించే పని కూడా మోదీనే చేశారు: నిర్మలా సీతారామన్
- ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారు
- ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారు
- ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదు
- నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోంది

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి -మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి









**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 02:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని విజయ సాయి సెంట్రల్ హైస్కూల్ లో శనివారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో అయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి, కని పెంచిన తల్లిదండ్రులకు, తమకు పాఠాలు బోధించిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అలాగే విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఎంతో మంది తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. విద్యార్థి దశలో సెల్ ఫోన్ వల్ల ఎంతో మంది చెడు దారుల వైపు మళ్ళుతున్నారని,దీనికి సంబందించిన విషయాలపై తమకు ఎన్నో పిర్యాదులు వస్తున్నాయని వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి వారి ప్రవర్తనలో మార్పు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆకాక్షించారు. విద్యార్థులు చదువుకున్న పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు స్పెషల్ గెస్ట్ గా పిలిచే స్థాయిలో ఉండే ఉన్నత స్థాయి లో విద్యార్థులు ఉండాలని సూచించారు.

**అవార్డు ఎంపిక పట్ల సిఐ నిరంజన్ రెడ్డి కి సత్కారం..**

మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు,విద్యార్థులు ఘనంగా సత్కరించారు.విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, జగిత్యాల జిల్లా నుంచి సీఐ నిరంజన్ రెడ్డి అవార్డు కు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

## మేడిపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయ ప్రహరీ పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్







**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 02** :జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఆ తరువాత శివ మార్కండేయ దర్శించుకున్నారు భూమి పూజ కార్యక్రమంలో మేడిపల్లి భీమారం మండలాల అధ్యక్షులు రమేష్ రెడ్డి నరేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ మార్కెట్ కమిటీ డైటరెక్టర్ బలగం రాజేష్ మాజీ జడ్పీటీసీ కుందరాపు జలందర్ మేడి పల్లి మాజీ సర్పంచులు బొంగొని రాజా గౌడ్ ఉరుమడ్ల నర్సయ్య అంగడి ఆనంద్ గంగాధర్ మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్ చేపూరి నాగరాజు సాయిని గంగారెడ్డి శ్రీపాద దామోదర్ రావు శ్రీనివాస్ రావు కుందేన సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి బద్దం వినయ్ రెడ్డి అయ్యప్ప స్వామి భక్తులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఆపండి

- టిజె ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ
- ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలు రాయడమే నేరమా.?
- జర్నలిస్టును టార్గెట్ చేసిన ఏ ప్రభుత్వానికైనా మనుగడ లేదు
- రేవంత్ రెడ్డి సర్కార్ లో సైతం జోరుగా జర్నలిస్టులపై అక్రమ కేసులు
- ప్రజల సమస్యలు, అవినీతి, అక్రమాలు రాసే జర్నలిస్టులు కనుమరుగు
- అక్రమ కేసులు తట్టుకోలేక జర్నలిజానికి దూరం అవుతున్న సీనియర్లు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాద్ ఫిబ్రవరి 02 :** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులను వెంటనే ఆపాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం పేర్కొంది. కమిటీ సభ్యులు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సమావేశమై తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న కేసులపై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అవినీతి అక్రమాలు చేసే వాళ్లు ఫిర్యాదులు చేశారన్న నెపంతో తప్పుడు కేసులు బనాయించడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా ప్రజా సమస్యలను వ్రాస్తున్న జర్నలిస్టులపై కొంతమంది రాజకీయ నాయకులు వాళ్ల అవినీతి అక్రమాల దందాలకు జర్నలిస్టులు అడ్డు వస్తున్నారని స్థానిక పోలీసుల సహకారంతో తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇదే కాకుండా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం మర్చి పోయారని దానితో సమస్యలు తీరడం లేదన్నారు. కాబట్టి ప్రజాక్షేత్రంలో కి తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఉంటుందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం పత్రికల్లో రాయడమే కాకుండా వాటిని అధికారుల దృష్టికి ఫిర్యాదులతో తీసుకు వెళ్లి తీర్చే వరకు పోరాటం చేయవల్సిన సమయం ఆసన్నమైందని సంఘం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, ఈఎస్ఐ ఆసుపత్రుల్లో రోగులకు వైద్యం అందడం లేదని దీనిపై తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు త్వరలో సందర్శించి రోగుల పరిస్థితిపై పూర్తి వాస్తవాలు సేకరించి ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఉపాధ్యక్షులు శ్రీధర్ యాలాల, భవాని, మీడియా స్టేట్ కో ఆర్డినేటర్ బాపట్ల కృష్ణ మోహన్, ట్రెజరర్ సతీష్, జాయింట్ సెక్రెటరీ లు కీర్తి రాజ్, మమత, సారిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ

# ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ ఆత్మీయ సభ



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట మండలం ప్రతినిధి ఫిబ్రవరి 02** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయురాలు జెట్టి రాధా రాజేశం పదవి విరమణ ఆత్మీయ సభ ఆదివారం జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జెట్టి రాధా రాజేశం లను తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు మిత్రులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జానయ్య మాట్లాడుతూ జట్టి రాధా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని చదువుకున్న కాలం నుండే మంచి క్రమశిక్షణతో ఉండేదని అన్నారు మేము రాధ తో కలిసి చదువుకున్న వాళ్ళమని ఆమె అంటే ఎంతో గౌరవం ఉందన్నారు ప్రొఫెసర్ గా కాకుండా చిన్ననాటి మిత్రురాలు రాధా రిటైర్మెంట్ అవుతుందని అందరం కలుసుకుంటామనే ఉద్దేశ్యంతో రావడం జరిగిందన్నారు . పి ఆర్ టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలు రాధా మల్లేశం రిటైర్మెంట్ అవ్వడం చిన్ననాటి మిత్రులందరికీ కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు ఉపాధ్యాయురాలు రాధా రాజేశం ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని ఆమె ఎక్కడ ఉద్యోగం చేసినా క్రమశిక్షణ తో పనిచేశారని ఉపాధ్యాయ యూనియన్ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసేదని అన్నారు రాబోయే కాలంలో యూనియన్ కు ఇలాగే సేవలందించాలని ఆయన కోరారు రిటైర్మెంట్ తర్వాత ప్రజాసేవకు సమయం కేటాయించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిడి దొడ్డి సమ్మయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో ప్రకృతిని రక్షించండి

# అంబిర్ సరస్సును కాపాడండి ర్యాలీ నిర్వహించిన ప్రజలు





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 02:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ బతుకమ్మ ఘాటు వద్ద ఆదివారం ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని ప్రకృతిని రక్షించండి మరియు మన భవిష్యత్తును కాపాడండి అనే నినాదంతో ర్యాలీ చేసి అక్కడి నాన్ వెజ్ మార్కెట్లో ఉన్న వ్యర్థాలను చెరువులో కలుపొద్దు అంటూ కొనుగోలుదారులు మరియు విక్రేతలకు గులాబీ పువ్వు ఇచ్చి మరీ అభ్యర్థించారు. ఈ సరస్సు ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్య నెలకొందని పోలీసు డిపార్ట్మెంట్ అధికారులు దయచేసి ఆక్రమణలను తొలగించాలని కోరారు, కేపీ హెచ్‌బీ సీఐ కి గులాబీ పూలు అందించిన చిన్న పిల్లలు మా తల్లిదండ్రులు తో బయటకు వెళ్ళేటప్పుడు ఇక్కడ చాలా దుర్వాసన వస్తుందని తలనొప్పి, వాంతులు వస్తున్నాయి సార్ దయచేసి మా భవిష్యత్తును కాపాడండి అని సిఐ కి గులాబీ పూలు అందించారు. సిఐ స్పందిస్తూ నా వైపు నుండి నేను చేయగలిగినంత సహాయం చేస్తాను అని అన్నారు.ఇంత ప్రజానీకం వచ్చినా స్థానిక అధికారులు రాకపోవడం పట్ల ప్రజలు బహిరంగంగానే ఈ దుకాణా ల అద్దెలు వసూళ్లలో సిబ్బంది పాత్ర ఉందేమో అని చర్చించుకున్నారు అలాగే ప్రగతినగర్ ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్ , నీటిపారుదల శాఖ అధికారులు ఎవరు రాకపోవటం అంబిర్ లేక్ ఆక్రమణల వైపు అధికారులెవరూ చొరవ చూపకపోవడంతో సరస్సు దుస్థితి ఇలా నెలకొంది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రగతి నగర్ ప్రజలు, చిన్నపిల్లలు, సీనియర్ సిటిజన్స్ అందరు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి కి

## గంగ పుత్రులు మొక్కులు చెల్లింపు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 02**: ఎల్లారెడ్డి పేటలోని పల్లె ప్రకృతి వనంలో గల గంగమ్మ తల్లి కి గంగ పుత్రులు కొబ్బరి కాయలు కొట్టి, నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి ప్రతి ఏటా మాఘ మావాస్య పండగ అనంతరం ఇక్కడ గంగమ్మ తల్లి కి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందని పూర్తి స్థాయిలో గంగమ్మ తల్లి గుడి అన్ని హంగులతో నిర్మాణం జరగడానికి గ్రామం లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు పెంటం పద్మయ్య,పెంటం నాగేశ్వర్, పెంటం మైసయ్య, పెంటం ప్రవీణ్ కుమార్, పెంటం శ్రీనివాస్,పెంటం కిషన్, పెంటం ఎల్లయ్య,పెంటం శైలెందర్ ,ఆంధ్రపు నర్సయ్య మానుకోల దేవదాస్,మానుకోల సుధాకర్ ,అమర్ నాథ్, పెంటం భూమేష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు...





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 02 :** కొంపల్లి కి చెందిన బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలుసుకుని మాజీ మంత్రి హరీష్ రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కొంపల్లి లోని వేణుగోపాల్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వం చేసిన హత్యేనని, ప్రభుత్వ అసమర్థ పాలన – అనాలోచిత నిర్ణయాలు తోనే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, బిల్డర్ల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం, చదువుల కోసం, ఏదైనా అత్యవసర ఆపదలో ఉన్న వారు అమ్ముకుందామంటే ప్లాట్లు అమ్ముడుపోని దుస్థితి నెలకొందని గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రియల్ ఎస్టేట్ రంగంలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా హైదరాబాద్ ను పెట్టుబడులకు స్వర్గధామంగా మారిస్తే, నేడు కాంగ్రెస్ పాలకులు మాత్రం వారి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను భయపెట్టే విధంగా హైడ్రా ను ఏర్పాటు చేశారని హైడ్రా వలన పెట్టుబడు దారులు ముంబై, నోయిడా, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలి పోయే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యతో వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వం కానీ, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు కాని ఎవరు వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమని రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అంటే నాకు బాగా తెలుసు అని మాటల్లో చెప్పడం కాదు, మీరు వచ్చి వేణుగోపాల్ రెడ్డి కుటుంబంతో మాట్లాడి వారి కష్టాన్ని అర్థం చేసుకోవాలని భవిష్యత్తులో మిగతా బిల్డర్లు కు ఈ పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు బడా బడా బిల్డర్ లతో సమావేశాలు నిర్వహించి రియల్ ఎస్టేట్ అంతా బాగానే ఉందని చెప్పడం కాదు, చిన్న చిన్న బిల్డర్ లతో మాట్లాడి హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ పరిధిలో పర్మిషన్ లు ఎందుకు ఆలస్యం జరుగుతుతున్నాయని ప్రశ్నించారు లంచాల పేరిట వేదింపులు ఎందుకు ఎక్కువవుతున్నాయని మున్సిపల్ శాఖ మంత్రిగా మీరే ఉన్నా రియల్ ఎస్టేట్ రంగంపై సమీక్షా సమావేశం నిర్వహించాలని సూచించారు . బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి మా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హరీష్ రావు హామీ ఇచ్చారు

## గిరిజన తాండా ల

## రోడ్డు పనులను నిలిపివేసిన కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆగ్రహం

సుమారు 100 కిమి మేర నిలిచిపోయిన గిరిజన గ్రామాల లింక్ రోడ్లు

కంకర తెలిన రోడ్లపై గిరిజనులు నడవలేని దుస్థితి





**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 02 :**గిరిజన తండాల రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళవారిపేటలోని గిరిజన తండాలకు గ్రామాల లింక్ రోడ్ల దుస్థితిని అదివారం నర్సంపేట మాజీ ఎమ్మె ల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ధి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో తాను నర్సంపేట శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో నర్సంపేట నియోజకవర్గంలో ఖానాపురం మండలంలో మంగళావారిపేట గిరిజన గ్రామాలతో పాటు ఇతర మండల పరిధిలోని మారుమూల గిరిజన తండాలకు , గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. సదరు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తి కాగా కంకర పోసి పనులు ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే ముందుచూపు లేకుండా ఒక విజన్ అంటూ లేకుండా పనులను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పనుల నిలుపుదల తో తండాల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో గిరిజన గ్రామాల లింక్ రోడ్లు సుమారు 100 కి.మి మేర రోడ్ల పనులు నిలిచిపోవడంతో కంకర తేలి ప్రజలు కనీసం నడవలేని దుస్థితిలో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలు జరిగి గాయాల పాలవడం ,మృత్యువాత పడ్డ సంఘటనలు ఇటివలే నియోజకవర్గంలో చూసామన్నారు. అభివృద్ధి అనేది నిరంతరమైందని అలాంటిది రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల పేర కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాకు తెరలేపిన విషయాన్ని ప్రజలు పసిగట్టారని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ తగిన గుణపాఠం చెబుతారని విమర్శించారు. గ్రామాల్లో, తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో గ్రామ ప్రజలే తేల్చుకుంటారన్నారు. రోడ్ల పనులు అర్థాంతరంగా ఆపేసి , నిధులు మళ్ళించి సొంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు.గిరిజన గ్రామాల్లోకి వచ్చి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరు ఇచ్చి టెండర్లు పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక తట్టెడు మట్టి తీయలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మి వెంకటనర్సయ్య ,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి మాజీ జెడ్పీటీసీ స్వప్న – బత్తిని శ్రీనివాస్ గౌడ్ , బీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఎల్లారెడ్డి పేట మండల

## కేంద్రంలో ఆటో బోల్తా, పలువురికి తీవ్రగాయాలు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 02:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ఆటో బోల్తా పడి ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డ్రైవర్ మద్యం సేవించి ఆటో నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ఆటో లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగ స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆటో లో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు బండ లింగంపల్లి గ్రామానికి చెందిన రాజం తలకు తీవ్ర గాయాలు కాగ అతన్ని మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ కు తరలించారు.

## బిజెపి పార్టీ కి గచ్చిబౌలి
# డివిజన్ లో పెరుగుతున్న ఆదరణ

-అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్,బీఆర్ఎస్ నుండి బీజేపీ లో చేరిక

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 02:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ జోగు, నరేష్, ఎల్లెష్ అలకుంట, ప్రవీణ్ కుమార్ గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ పార్టీలో చేరారు. వారికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చూపించిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుమన్,మన్నే విష్ణు,మల్లేష్ జోగు,నరేష్, ఎల్లెష్ అలకుంట, ప్రవీణ్ కుమార్,వంశి,చిన్న, దేవేష్, మోహన్,విష్ణు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 న చలో
## హైదరాబాద్ కు తరలి రావాలి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 02:** కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఈనెల 20న తలపెట్టిన చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక లో ఆదివారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ఇచ్చి 14 నెలలు గడుస్తున్నా నేటికీ హామీలు అమలుకు నోచుకోక పోవడం శోచనీయమని విమర్శించారు. ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు మామిడాల బాల మల్లేష్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య పైసా రామదాసు పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ నాయకులు మామిడాల మహేష్ మధు పివైఎల్ నాయకులు కోలా క్రాంతి వడ్లకొండ నవీన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శోభ కుటుంబానికి పద్మశాలి చేయూత పరామర్శ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 02:** ఇటీవల అనారోగ్యంతో ఆలేరు పట్టణానికి చెందిన నరాల శోభ మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్నీ పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని ఆదివారం అందజేశారు. బాధిత కుటుంబానికి పద్మశాలి చేయూత సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపి ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి చిక్క శ్రవణ్ కుమార్ డాక్టర్ చింతకింది వెంకటయ్య వంగరి శివకుమార్ డాక్టర్ చింతకింది వెంకటేష్ గజ్జెల రమేష్ బేతి బాలరాజు ఎన్నం సోమరాజు ఎలగందుల దయాకర్ చింతకింది బాలరాజు మెరుగు శ్రీధర్ గట్టు రాజు తదితరులున్నారు.

## రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో
# పాల్గొన్న ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





**షణ్ముఖ వెలుగు హాఫీజ్ పేట్ ప్రతినిధి ఫిబ్రవరి 02:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలో సేవా భారతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కె ,10కె, 21కె రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో ఐటీ పరిశ్రమ, వాణిజ్యం శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సేవా భారతి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో 5కె , 10కె, 21కె రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని, పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని, బాలికలను సంరక్షించాలని, బాలికల రక్షణనే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మహిళ సాధికారికత సాధించాలని, మహిళల పట్ల వివక్ష నశించాలని మహిళలు అన్ని రంగాల్లో సమానమని నిరూపిస్తున్నారని స్వశక్తి తో ఎదగాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించిన సేవా భారతి సభ్యులను , ఈ రన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు . నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరం అని గుర్తు చేయడం ఈ రన్ ఎంతగానో తోడ్పడుతుంది అని ఎంతో మందికి స్ఫూర్తి గా నిలుస్తుంది అని , వృద్ధులు ,యువత , చిన్న పిల్లలు పాల్గొనడం ఎంతో ఆనందదాయకం అని , ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని, శారీరక శ్రమ వలన మానసిక ఉల్లాసం ,ప్రశాంతత చేకూరుతుందని, మారిన జీవన శైలి లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యాయమం చేయాలని, ఈ రన్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ,ఇది ఒక మంచి శుభపరిణామం అని అరికెపూడి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వహకురాలు బాల లత, సేవా భారతి నిర్వాహకులు ఉష ,సునీత మరియు తదితరులు పాల్గొన్నారు

## దేశ బడ్జెట్ లో తెలంగాణకు
## అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం -జగదీశ్వర్ గౌడ్

టీ పీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజవర్గం నుండి కదలిన కాంగ్రెస్ సైన్యం





**షణ్ముఖ వెలుగు హాఫీజ్ పేట్ ప్రతినిధి ఫిబ్రవరి 2:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా ట్యాంక్ బ్యాండ్ పై ఉన్న అంబేత్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ,సీతక్క ,ఎమ్మెల్యే లు, చైర్మన్లు,నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ బొంతు శ్రీదేవి నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, యువకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికగా
## బీసీ లకు సీట్లు కేటాయించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ

మరిపెడ మండల, పట్టణ కమిటీల నియామకం



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి 02:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు జనాభా ప్రాతిపదికపై సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు,మండల అధ్యక్షులు గా దిగజర్ల ముఖేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల మునేష్, మరిపెడ పట్టణ కమిటి అధ్యక్షులు గా దేవర శెట్టి లక్ష్మీనారాయణ లను నియమించి నియామాక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా వున్న బీసీ లకు చట్ట సభల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి తగు స్థానాల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించి బీసీ లకు సముచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి. మురళీధర్ స్వామి, జిల్లా నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్ లు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

## ప్రభుత్వ హాస్టల్స్ లో
# సౌకర్యాలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం



– యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 3 :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్స్ లో నాణ్యమైన భోజనం అందించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ( యుఎస్ఎఫ్ఐ ) జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన మెనూ విద్యార్థుల సంక్షేమం పై కమలా పూర్ బిసి బాలుర హాస్టల్ ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నూతన మెనూ అమలు చేస్తూ విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించాలని ప్రకటన చేసినప్పటికి కేవలం పత్రికల్లో చూడడానికి మాత్రమే కనబడుతుంది కానీ విద్యార్థులకు నూతన మెనూ అమలు చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం పరిశీలన చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఒక విద్యార్థికి కేవలం 50 గ్రాముల మటన్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని ఒక విద్యార్థికి 50 గ్రాముల మటన్ ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. దీనిని ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి విద్యార్థులకు సరిపడా మటన్ గాని చికెన్ గాని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు చలి కాలంలో పూర్తి స్థాయిలో దుప్పట్లు అలాగే దోమ తెరలు ప్రభుత్వం అకాడమిక్ ఇయర్ ప్లానింగ్ ముందుగానే అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన మెనూ అమలు చేయాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ రాకేష్ మహేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ నిధుల విడుదలకు సహకరించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎస్సీ సెల్ నాయకులు



**షణ్ముఖ వెలుగు శ్రీ రంగాపురం మండల ప్రతినిధి ఫిబ్రవరి 2:** మండల కేంద్రానికి చెందిన ఎస్సీ,ఎస్టీ నిధుల విడుదలకు కృషి చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి మండల ఎస్సీ సెల్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శ్రీ రంగాపురం మండల పరిధిలో అన్ని గ్రామాల రోడ్లు,డ్రైనేజీ పనులకు 70 లక్షల రూపాయల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ బీసీ సెల్ ప్రెసిడెంట్ కురుమన్న,మండల ఎస్టీ నాయకులు బలరాం నాయక్, వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య నాయుడు,శేరుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య యాదవ్, కంబాలపురం మల్లేష్ యాదవ్, నాగసానిపల్లి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరిపెడ పట్టణ అధ్యక్షునిగా దేవర శెట్టి లక్ష్మీనారాయణ

నియామక పత్రం అందజేసిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ




**షణ్ముఖ వెలుగు, డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి 02:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరిపెడ పట్టణ అధ్యక్షునిగా పట్టణ వాస్తవ్యులు దేవర శెట్టి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు, పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారు వెంకటరమణ, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి. మురళీధర్ స్వామి లు నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి నియామక పత్రాన్ని అందజేసి బీసీ ల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు, అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షునికి, రాష్ట్ర ఉపాధ్యక్షునికి, జిల్లా నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్ లకు ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేకూరే విధంగా శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు.

## ఇంటి పాలేరు యాకూబ్ పై దాడి చేసిన మాజీ మంత్రి డి ఎస్ రెడ్యానాయక్ భార్య లక్ష్మి

అవమానం తో పురుగుల మందు తాగిన పాలేరు యాకుబ్

చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02:** మాజీ మంత్రి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ భార్య, బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత తల్లి ధరంసోత్ లక్ష్మి తమ దగ్గర పాలేరు గా పని చేస్తున్న యాకుబ్ అనే వ్యక్తి ఆరోగ్యం బాగా లేక ఒక రోజు పనికి రాకపోవడంతో మరుసటి రోజు కోపంతో అతనిని దారుణంగా దూషిస్తూ భౌతిక దాడికి పాల్పడి గొంతు నులుమడంతో తట్టుకోలేక బాధితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు,. ప్రస్తుతం అతడు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. ఇప్పటికే ఈ విషయం పలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమై రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. లక్ష్మి ఇదే రకమైన వ్యవహార శైలి తో గతములో కూడా ఒక పోలీస్ ఆఫీసర్ గల్లా పట్టుకున్న సంఘటన జరిగింది, 30 ఏండ్లు ఎమ్మెల్యే గా ఒకసారి మంత్రిగా పనిచేసిన వ్యక్తి భార్య ఇలా ప్రవర్తించడం ఏంటని ప్రజలు వాపోతున్నారు.

## దేవర లచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 02:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని వెలిశాల గ్రామానికి చెందిన దేవర లచ్చమ్మ ఇటీవలి కాలంలో మృతి చెందారు మృతురాలి కుటుంబానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాల మేరకు ఆ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ అనంతరం మృతురాలి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లంల యాకయ్య, మొరిగల వెంకన్న,మొగిలి రవి, జేరుపోతుల రమేష్ గౌడ్, ఎస్.కె యాకూబ్ పాషా, ఆకుల రమేష్ గౌడ్, కుంభం యాకయ్య, దేవర సతీష్, దేవర నరసింహ, దేవర వీరయ్య, మొరిగాల కృష్ణ గౌడ్, కుంభం మహేష్ గౌడ్, మొగిలి సోమయ్య, బత్తిని చంద్రయ్య, వెంకటేష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మవోయిస్టులు, భద్రత దళాల మధ్య భీకర పోరు జరుగుతోంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు ఆదివారం భగ్నం చేశాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్‌ను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని ధ్వంసం చేశాయి. ఊసూరు - ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీనీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తించింది. అనంతరం ఈ ఐఈడీని సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అందులోభాగంగా ఊసూరు-ఆనపల్లి రహదారిపై ఈ ఐఈడీని గుర్తించాయి. మరోవైపు బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు.

# బాల వికాస సేవలు అభినందనీయం...








తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో ఆత్మ హత్యలు చేసుకుంటే పిల్లలు అనాధలు అవుతున్నారు.

మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించండి

వికాస బాలల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్...

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 02** బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(అనాధ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి బాల వికాస పిల్లలకు తినిపించారు. బాల వికాస పిల్లలు తమ అనుభవాలను, తమ తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నామని బాల వికాస పిల్లలు వారి అనుభవాలు తెలియజేశారు. జమ్మికుంట లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారైన ఆయనకు బాల వికాస కో ఆర్డినేటర్ లు సభ్యులు కోలాట నృత్యాలతో పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని వికాస బాలల పుట్టిన రోజు వేడుకలకు హాజరు కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. కన్నతల్లిని ఉన్న ఊరును మర్చిపోకూడదనే నానుడిని నిజం చేస్తూ బాలక్క విదేశాల్లో ఉండి ఇక్కడ చేస్తున్న సమాజ సేవలో ప్రతి ఒక్కరం పాలు పంచుకుని వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవాలని ఆయన అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులను తయారు చేయించి అందరికీ అందజేయాలని వికాస బాలలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.వికాస బాలలకు అందరూ తన వంతు సహాయ సహకారాలు ప్రేమ అభిమానాలు అందించాలని ఆయన సూచించారు. వికాస బాలల పుట్టినరోజుకు తమ తమ పనులు విడిచిపెట్టు కొని ఇంత పెద్ద మొత్తంలో హాజరైన బాల వికాస తల్లులకు అభినందనలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వికాస పిల్లలకు తినిపించి వారి ఉదార స్వభావాన్ని ప్రేమను చాటుకున్నారు. బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ 8 రాష్ట్రాలలో 7000 మంది సభ్యులతో విస్తరించి సేవలందించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం, దీక్షిత్ గౌడ్, నాయి నేని రాజేశ్వరరావు, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి రెడ్డి, ఎండి రషీద్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన బాల వికాస కో ఆర్డినేటర్ లు, అమూల్య బాల వికాస సభ్యులు వికాస బాలలు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు కేటాయింపులు గుండు సున్నా-కాంగ్రెస్ శ్రేణుల నిరసన







నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణపై సవతి ప్రేమ చూపిస్తున్న బిజెపి.

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు కల్లూరు ఫిబ్రవరి 2 :** ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం , కల్లూరు ప్రధాన రహదారి కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లూరు మండలం కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణకు జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను కేటాయించి తెలంగాణ ప్రజలను ఆదుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 8 వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వర్గాలను, పెట్టుబడిదారు వర్గాలను, మెప్పిస్తూ మధ్యతరగతి వర్గాలను ఊరిస్తూ, మసిపూసి మారేడు కాయ గా మార్చిన బడ్జెట్ అని మౌలిక సమస్యలను, పేదలను, నిరుద్యోగులను వంచించిన బడ్జెట్ అని, అధిక ధరలను, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయలేని బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు చందర్ రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో బీహార్ కు వరాలు కురిపించి, తెలంగాణ తదితర రాష్ట్రాలకు మొండి చేయి చూపించిన బడ్జెట్ అని ప్రతిపక్ష రాష్ట్రాలకు సవతి తల్లి ప్రేమను చూపించి, మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయ పరిమితిని 12 లక్షల దాకా పెంచామని , గొప్పగా ప్రచారం చేసుకుంటుందని జీఎస్టీ పేరు మీద విపరీత బాదుడు బాదుతూ వినియోగ వస్తువులన్నింటి ధరలు పెంచారని ఆఖరికి పాప్ కార్న్ ను కూడా వదిలిపెట్టలేదని మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ మీద అత్యధిక టాక్స్ లు వసూలు చేసి అల్పాదాయ, మధ్య ఆదాయ వర్గాలను విపరీతంగా దోపిడీ చేస్తున్నారని వీటి ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల పై భారం పడుతున్నది ఆవేదన వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయడం ఖాయం





ఎమ్మెల్యే పై నిందలు వేస్తే ఊరుకునేది లేదు

అడ్డ గూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 02:** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే ఎంతటి వారినైనా కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని అడ్డ గూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్ అన్నారు. అడ్డ గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. అడ్డ గూడూరు మండలంలో కొందరు సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేస్తూ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ పార్టీ నాయకుల మధ్య చిచ్చు పెడుతున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరైనా మన ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో పనిచేయాలన్నారు, ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి తప్ప పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే మాత్రం కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఖాయమన్నారు. మోత్కూరు లో ఈనెల మూడో తారీఖున ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంకు, జిల్లా ఉపాధ్యక్షుడిగా పైళ్ళ సోమిరెడ్డికి సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని పలువురు పార్టీ వ్యతిరేకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని ఆ సన్మానం కార్యక్రమానికి మాకు ఏం సంబంధం లేదన్నారు. మండల పార్టీ అధ్యక్షునికి తెలియకుండా ఏ కార్యక్రమం నిర్వహించిన ఎంతటి వారైనా కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కై పనిచేసిన వారికే మొదటిగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కష్టపడ్డ నాయకులకే టికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మోత్కూరు మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల సాగర్, చిత్తలూరు సోమయ్య , బాలెంల సైదులు, చెరుకు వెంకన్న, మంటిపల్లి గంగయ్య, గోలి రాంరెడ్డి, మేకల పవన్, గుత్త వినోద, ముత్తమ్మ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు